Lions International
DISTRICT 316D

DISTRICT GOVERNOR'S NEWS LETTER
AUGUST - 2024

316D లయన్స్ స్పందన

Ln. GADDE SESHAGIRI, PMJF
DISTRICT GOVERNOR



Ln. MUTYALA RAMARAO
EDITOR

నూతన లయనిస్టిక్ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కార్యాలయ ప్రవేశం...



3.7.2024న జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి గారు జిల్లా కార్యాలయంలో శాస్త్రోక్తంగా ప్రవేశించి, నూతన లయనిస్టిక్ సంవత్సర కార్యక్రమాలు ప్రారంభించారు. ఇమ్మీడియేట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ జె.ఎన్. శంకరగుప్త గారు ప్రస్తుత గవర్నర్ లయన్ గద్దె శేషగిరి గారిని, వైస్ గవర్నర్ లయన్ వి.వి.పి.ఎస్. ఆంజనేయులు గారినీ సాదరంగా ఆహ్వానించి, గవర్నర్, వైస్ గవర్నర్ స్థానాలలో కూర్చోబెట్టారు. పలువురు పాస్ట్ గవర్నర్స్, లయన్ నాయకులు, సభ్యులు విచ్చేసి, శుభాకాంక్షలు తెలిపారు.















జిల్లా గవర్నర్ న్యూస్ లెటర్ - ఆగస్ట్, 2024

316D లయన్స్ స్పందన

Ln. GADDE SESHAGIRI, PMJF
DISTRICT GOVERNOR

Ln. VVPS ANJANEYULU, PMJF
1st VICE DISTRICT GOVERNOR

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం!

పర్యావరణం... ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రజల్ని భయపెడుతున్న అంశం. చాలా విషయాలలో మాదిరిగా ఈ విషయంలో కూడా మానవ తప్పిదాలే ప్రస్తుత భయానక పరిస్థితికి కారణం. భవిష్యత్ కంటే ప్రస్తుత సౌఖ్యమే ముఖ్యమనుకుంటున్న మన ఆలోచనా ధోరణే ఈ పరిస్థితిని తెచ్చిపెట్టింది. ఎటు చూసినా కాలుష్యం... రకరకాలుగా మనం పెంచి పోషించుకుంటున్న అనర్థం.

ఈ విషయంలో మన బాధ్యత ఎంత?, ఈ పరిస్థితిని మెరుగుపరచుకోవడానికి మనం ఏం చేయాలో, ఏం చేయకూడదో ఆలోచిస్తే సమాధానాలు చాలా సులభంగానే లభిస్తాయి. ఆచరణకు వచ్చేసరికి మాత్రమే మనకి ఈ విషయం గుర్తుండడం లేదు.

బజారుకి బయల్దేరాం... మనతో ఒక సంచి తీసుకెళ్లడం పెద్ద కష్టమేమీ కాదు కదా! కానీ ఎందుకు చేయం? ప్రయాణానికి సన్నద్ధం అయ్యాం... మనతో ఒక వాటర్ బాటిల్ తీసుకెళ్లవచ్చు కదా! కానీ తీసుకెళ్లం. ఎందుకంటే వాటర్ బాటిల్ మోయడం మనకి బద్ధకం. దారి పొడవునా వాటర్ బాటిల్స్ కొని, త్రాగి పారేయడం చాలా ఈజీ. ఇలా ఒకటి కాదు... రెండు కాదు... మన నిత్య జీవితంలో లేచింది మొదలు... పడుకునే వరకూ మనకి తెలియకుండానే, తెలిసినా కూడా 'నా ఒక్కడి వల్ల ఏమవుతుందిలే' అనుకుంటూ మనల్ని మనమే మోసం చేసుకుంటూ బ్రతికేస్తున్నాం.

ఈ పరిస్థితిని 'లయన్స్ క్లబ్స్' ద్వారా చక్కదిద్దే ప్రయత్నం మనం చేయాలి. ముందుగా ఇది మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. తరువాత... పర్యావరణ మార్పుల వల్ల ఏర్పడుతున్న దుష్పరిణామాలను వివరిస్తూ పర్యావరణ పరిరక్షణపై పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయాలి. ప్లాస్టిక్ వాడకం వీలైనంత వరకూ తగ్గించడం, ఎ.సి.లు, మోటార్లు వంటి ఎలక్ట్రిక్ సాధనాల వాడకాన్ని నియంత్రించుకోవడం, మోటార్ వాహనాల వాడకాన్ని తగ్గించుకోవడం, భూగర్భ జలాల్ని కాపాడుకోవడానికి ఇంకుడు గుంతలు వంటి వాటిపై శ్రద్ధ పెట్టడం, మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించడం... ఇలా మనం చేయదగ్గ కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి.

పర్యావరణ పరిరక్షణ అనేది లయన్స్ గ్లోబల్ కాజెస్‌లో ఒక అంశం. ఈ సంవత్సరం మన జిల్లా కార్యక్రమాలకు ఎంచుకున్న అయిదు గ్లోబల్ కాజెస్‌లో కూడా ఈ అంశం ఉంది. అందుచేత మనం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసి ఉంది. మొక్కలు నాటడానికి ఇప్పుడే అనువైన సమయం. అందుచేత ఆగస్ట్ నెలలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాల్ని తీసుకోవలసిందిగా నేను ఇచ్చిన పిలుపు ప్రకారం ఈ కార్యక్రమాన్ని విరివిగా చేపట్టిన అన్ని క్లబ్‌లకూ అభినందనలు. అయితే ఈ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా కొనసాగించాలి.

పైన సూచించిన ఇతర కార్యక్రమాలతో కూడా పర్యావరణ పరిరక్షణకు అన్ని క్లబ్‌ల వారూ వీలైనంత కృషి చేయాలని కోరుతూ... శుభాభినందనలతో... మీ...



లయన్ గద్దె శేషగిరి, PMJF
జిల్లా గవర్నర్



BE HUMANE...



మొదటి కేబినెట్ మీటింగ్



21.7.2024న పోరంకిలోని మురళి రిసార్ట్‌లో జిల్లా ప్రథమ కేబినెట్ సమావేశం జరిగింది. జిల్లా గవర్నర్ మరియు జిల్లా కేబినెట్‌కి అడ్వయిజర్స్‌గా ఉన్న పాస్ట్ జిల్లా గవర్నర్స్, కేబినెట్ సభ్యులు ఈ సమావేశంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. 'లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 316డి సర్వీస్ ట్రస్ట్' పేరుతో ఒక ట్రస్ట్‌ని ప్రారంభించడానికి, దానికి సంబంధించి బ్యాంక్ అక్కౌంట్స్ నిర్వహించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

జిల్లాకి సంబంధించి బ్యాంక్ అక్కౌంట్స్ నిర్వహణ, ఆడిటర్ నియామకం, కంటెస్ట్ రూల్స్ తదితర అంశాలపై చర్చించి, ఆమోదం పొందడం జరిగింది.








CABINET MEETING










BE HUMANE...






Lions International


DISTRICT GOVERNOR
BE HUMANE...


DISTRICT GOVERNOR
BE HUMANE...

జిల్లా కేబినెట్ ఇన్‌స్టలేషన్

2024–25 లయనిస్టిక్ సంవత్సరానికి నూతన కేబినెట్ 'ప్రమాణ స్వీకారోత్సవం' ది. 21.7.2024న పోరంకిలోని మురళీ రిసార్ట్‌లో నిర్వహించడం జరిగింది. మన పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ చిగురుపాటి వరప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని, మొదటి వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వి.వి.పి.ఎస్. ఆంజనేయులు గారి చేత మరియు కేబినెట్ సభ్యుల చేత ప్రమాణం చేయించారు. శాసన సభ్యులు శ్రీ గద్దె రామ్మోహన్ ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారు. మల్టిపుల్ నాయకులు, ఇతర జిల్లాల గవర్నర్స్, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంతో ఘనంగా జరిగిన ఈ కార్య క్రమానికి కేబినెట్ సభ్యులే కాకుండా 900 మందికి పైగా రిజిస్ట్రేషన్ చేయించుకొని హాజరు కావడం మంచి పరిణామం.




















Lions International
DIST 316-D 2024-25
27th స్పందన
DISTRICT CABINET










LIONS CLUBS
INTERNATIONAL
DISTRICT 316-D












LIONS CLUBS
INTERNATIONAL



RELEIVING HUNGER



LC OF VIJAYAWADA SUPREME



LC OF VIJ VRK NAGAR MAHILA



LC OF GUDLAVALLERU



LC OF GUDIWADA



LC OF VIJAYAWADA RURAL



LC OF VIJAYAWADA VIJETHA SARYU

AWARENESS





ANTI DRUG AWARNESS RALLY



LC OF VIJAYAWADA GALAXY



LC OF VIJAYAWADA MEDICA



LC OF GUDIWADA PRAGATHI



LC OF VIJAYAWADA EAST IMPACT

DOCTORS' DAY



LC OF VIJAYAWADA SUPREME



LC OF VIJAYAWADA DIAMONDS



LC OF GOLLAPUDI KEERTHI



LC OF VIJAYAWADA JUBILEE HARITHA



LC OF VISSANNAPET



LC OF VIJAYAWADA VIJETHA SARYU

VISION



LC OF VISSANNAPET



LC OF VIJAYAWADA SAMARASYA

LION OF THE MONTH (JULY)

P. RAMAKRISHNA

President: LC OF VIJAYAWADA



- Contribution to LCIF - 1,000 $ (MJF)
- Sponsored New Members - 5
- Educational Scholorships
- Completed Installation - June, 2024
- Paid International & District Dues
- Conducted many Service Activities & Innovative Activities

MEDICAL CAMPS



LC OF GUDIWADA PRAGATI



LC OF VIJ VRK NAGAR MAHILA



LC OF VISSANNA PET



LC OF GUDIWADA PRAGATI

EDUCATION SUPPORT, BLOOD CAMP, PERMANENT PROJECT



LC OF VIJAYAWADA SUPREME



LC OF VJA JUBILEE HARITHA



LC OF KODURU DIVISEEMA



LC OF VIJAYAWADA GALAXY

INSTALLATIONS



LC OF GUDLAVALLERU



LC OF VIJ VRK NAGAR MAHILA



LC OF VIJAYAWADA MEDICA



LC OF VIJAYAWADA SUPREME



LC OF VIJAYAWADA JUBILEE HARITHA



LC OF VIJAYAWADA SAMARASYA



L. RAMAKRISHNA
District Chairperson
for Joy of Giving

Home Club:
LC of Vja. Jubilee Haritha

JOY OF GIVING

JOY OF GIVING WEEK
OCT 2 - OCT 8

'ఇవ్వడంలో ఆనందం' – లయన్స్ సభ్యులకు తెలియనిది కాదు. కానీ దీనికోసం ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడమే కొత్త. దేశవ్యాప్తంగా అక్టోబర్ 2-8 తేదీలలో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమంలో మనమూ ఎందుకు పాల్గొనకూడదు? ఈ ఆలోచనతో నేను Joy of Giving కార్యక్రమానికి District Chairperson గా ఉంటానని కోరినపుడు మన గవర్నర్ లయన్ గద్దె శేషగిరి గారు వెంటనే ఆమోదించి, నన్ను ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు.
ఇక్కడ ఇవ్వబడిన సూచనలు కేవలం ఉదాహరణకు మాత్రమే. మీకు తోచినది ఏదైనా ఇవ్వండి – ఆనందం పంచుకోండి. ఇంకా వివరాలకు, కొత్త ఆలోచనలకూ www.daanutsav.org ని సందర్శించండి. మీరు నిర్వహించిన కార్యక్రమాల వివరాలు, ఫొటోలను ఈ వెబ్‌సైట్ ద్వారా ఇతరులతో పంచుకోవడం మర్చిపోకండి. మన లయన్స్ Portal లో కూడా Submit చేయండి.

ప్రపంచం కోసం...

* ఎయిర్‌కండిషనర్, గీజర్, వాషింగ్‌మెషీన్ వంటి ఉపకరణాలన్నిటినీ ఒకరోజు పూర్తిగా వాడకుండా ఉండండి.
* పాత వార్తాపత్రికలతో కవర్లు తయారుచేయండి. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం కోసం వాటిని ఎక్కడైనా అందజేయండి.
* LED బల్బ్ కొనే స్తోమతు లేని కుటుంబానికి ఒక LED బల్బ్ కొని, బహుకరించండి.
* వాడిపోయిన మొక్కకి నీళ్లు పోసి, అది మళ్లీ నవనవలాడేలా చేయండి.
* బయట తిరిగే పనిబడినపుడు సిటీబస్‌ని గాని, షేర్‌డ్ ఆటోని గాని ఉపయోగించండి. ఆ విధంగా ఆదా చేసిన సొమ్ముని ఏదైనా మంచిపని కోసం విరాళంగా ఇవ్వండి.
* కొంతకాలం 'షవర్' స్నానం మానేసి, బక్కెట్‌లోని నీళ్లతో స్నానం చేయండి.
* కొంతమంది మిత్రులను కలుపుకుని, మీ ఇంటికి దగ్గరలోని ఏదైనా ఒక పార్క్ లేదా బహిరంగ ప్రదేశాన్ని శుభ్రం చేయండి. బహిరంగ ప్రదేశంలో ఉన్న ఏదైనా ఒక విగ్రహాన్ని శుభ్రం చేయండి.

మీ పరిచయస్తుల కోసం...

* మీ తల్లిదండ్రులకో, అత్తమామలకో, తాతయ్య-మామ్మలకో మీ జీవితంపై వారి ప్రభావాన్ని తెలియజేస్తూ ఒక ఉత్తరం వ్రాయండి.
* ఎవరైనా పేదవారికి ఒక జత కొత్త బట్టలు కొని ఇవ్వండి.
* మీ పనిమనిషికి అడక్కుండానే ఒక రోజు సెలవు ఇవ్వండి.
* మిమ్మల్ని ప్రభావితం చేసిన మీ చిన్ననాటి ఉపాధ్యాయులకు ఎవరికైనా కృతజ్ఞతా పూర్వకంగా ఉత్తరం వ్రాయండి.
* మీ ఆఫీస్‌లో ఫ్యూన్ లేదా ఇంట్లో నౌకర్‌ని తీసికొని, ఖరీదైన హోటల్‌కి భోజనానికి వెళ్లండి. వారి కుటుంబం గురించి వివరాలు అడిగి తెలుసుకోండి.
* మీ వీధి తుడిచేవారి నుంచి చీపుర్లు అందుకుని, మీరే మీ వీధిని శుభ్రం చేసుకోండి.
* మీ పనివారికి లేదా ఎవరైనా పేదవారికి ఒక మంచి థియేటర్‌లో ఉన్నత శ్రేణి సినిమా టిక్కెట్లు కొని ఇవ్వండి.
* మీ వీధిలోని ఇళ్లలో పనిచేసే వారి పిల్లలందరినీ పిలిచి, చాక్లెట్స్, స్వీట్స్ పంచండి.
* పారిశుద్ధ్య పనివారితో ఆప్యాయంగా మాట్లాడండి. వారి పనిని మెచ్చుకుని, చిన్న బహుమతులు ఇవ్వండి.

అపరిచితుల కోసం...

* ఇల్లూ వాకిలీ లేని అనాథను ఆప్యాయంగా పలకరించండి. ఒక పూట భోజనం పెట్టండి. లేదా ఒక చెప్పుల జత కొని ఇవ్వండి.
* ఈసారి మీరు ఆటోలో వెళ్తున్నపుడు మధ్యదారిలో ఆటో ఆపి, ఆటో డ్రైవర్‌కి ఒక కూల్‌డ్రింక్ ఇప్పించండి.
* అనాథ శరణాలయంలో లేదా వృద్ధాశ్రమంలో కొన్ని రోజుల పాటు సేవ చేయండి.
* ఆలనాపాలనా లేకుండా రోడ్లపై తిరిగే కొంతమంది పిల్లల్ని మీ కారులో లేదా టాక్సీలో ఎక్కించుకుని షికారుకు తీసుకెళ్లండి.
* రద్దీగా ఉండే రోడ్ క్రాసింగ్ వద్ద ఒక గంట నిలబడి, పాదచారులు రోడ్ దాటడంలో సహాయపడండి.
* మీ బీరువాని చక్కగా సర్ది, ఎక్కువగా ఉన్న లేదా ఉపయోగించని బట్టలను ఎవరికైనా ఇవ్వండి.
* అవయవ దానం చేయడం కోసం అనుమతి పత్రం పూర్తిచేసి ఇవ్వండి.
* వృద్ధులతో కూర్చుని మాట్లాడండి. భావితరానికి వారిచ్చే సలహాలను శ్రద్ధగా వినండి.
* వృద్ధులు, ఆడవారు లగేజ్‌లు మోయలేక అవస్థ పడుతున్నపుడు వారు అడక్కుండానే సహాయం చేయండి.

మీ కోసం...

* ఒకరోజు పూర్తిగా ఉపవాసం చేయండి లేదా కేవలం ద్రవాహారం మాత్రమే తీసుకోండి.
* ఇతరులతో మీకు ఏమైనా తేడాలుంటే వాటిని పరిష్కరించుకోవడానికి మీరే చొరవ చూపండి. 'సారీ'తో మొదలుపెట్టండి.
* మీకు ఏ మాత్రం తెలియని వారిని చిరునవ్వుతో పలకరించండి.
* ఒక చిన్న డైరీని తీసుకుని, ప్రతిరోజూ మీరు ధన్యవాదాలు చెప్పదగ్గ విషయాలను అందులో పొందుపరచండి.
* స్వహస్తాలతో ఏదైనా వస్తువును తయారుచేసి, ఎవరికైనా బహుకరించండి.
* ఇతర మతాల పవిత్ర స్థలాలను సందర్శించండి.
* మీరు ఆప్యాయంగా దాచుకున్న వస్తువును ఎవరికైనా ఇచ్చేయండి.
* మీరు చేయాలనుకుంటున్న పనులను ఒక కాగితంపై వ్రాయండి. అందులో ఒక పనిని వెంటనే పూర్తి చేయండి.
* 15 నిమిషాల పాటు కళ్లు మూసుకుని, పూర్తి మౌనం పాటించండి.

ఇటువంటి ఐడియాలు మీ దగ్గర ఇంకా ఉన్నాయా? ఉంటే దయచేసి వాటిని **99492 32111** నంబర్‌పై నాకు షేర్ చేయండి. నేను వాటిని మన మిత్రులందరికీ పంపించే ప్రయత్నం చేస్తాను.



HONORARY COMMITTEE MEETING

MULTIPLE GAT TEAM VISIT TO OUR DISTRICT



రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి!

DONATE BLOOD - SAVE LIVES

"అన్ని దానాలలో రక్త దానం మిన్న"

రక్తదానంపై ఏవిధమైన అపోహలూ వద్దు - ఆరోగ్యంగా ఉన్నవారు ఎవరైనా రక్తదానం చేయొచ్చు.
'రక్తదానం' సమయంలో దాత నుంచి తీసుకునే 300 మి.లీ. రక్తం
24 గంటల్లోనే తిరిగి వారి శరీరంలో తయారైపోతుంది.
పుట్టిన రోజు, పెళ్లిరోజు... మరేదైనా ఆనందకర సమయంలో రక్తదానాన్ని ఓ అలవాటుగా చేసుకోండి!

లయన్స్ క్లబ్‌లు, లయన్స్ నాయకులు తమ ప్రాంతంలోని సేవా సంస్థలలోను, కళాశాలలలోను రక్తదాన శిబిరాల ఏర్పాటుకు కృషి చేయగోరుచున్నాం.

20 మంది కన్నా ఎక్కువ దాతలు ఉంటే మేమే మీవద్దకు వచ్చి, రక్తదాన శిబిరం నిర్వహిస్తాం.
వివరాలకు ఈ క్రింది ఫోన్ నంబరుకి ఫోన్ చేయండి.

Smt. CHIGURUPATI MANJUVANI VARAPRASAD

LIONS DIST 316D BLOOD CENTRE

#29-4-54K, CSI CDA Complex, First Floor, Prakasam Road, Suryaraopet, VIJAYAWADA - 520 002.

Ph: 9849118077, 0866-257 3388, 257 3636.

ఎడిటోరియల్

ముఖ్యమైన రెండు కార్యక్రమాలు...

ప్రస్తుతం లయనిజం మన రెగ్యులర్ కార్యక్రమాల తరువాత రెండు అంశాల చుట్టూ తిరుగుతోంది. మెంబర్‌షిప్, LCIF కి విరాళాలు ప్రస్తుతం మన ప్రధాన కార్యక్రమాలలో ఒక భాగం. 'మిషన్ 1.5' పేరుతో ప్రారంభించబడిన కార్యక్రమం ప్రకారం 2027 నాటికి లయన్స్ ఇంటర్నేషనల్ సభ్యత్వం 15 లక్షలకు చేరాలి. ఈ లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఇప్పుడు మనం తీవ్రంగా కృషిచేస్తున్నాం. అయితే మన సభ్యత్వ వ్యవహారం 'కప్పల తక్కెడ'ను మరిపిస్తోంది. గత సంవత్సరం మన జిల్లాలో 710 మంది సభ్యులను చేర్పించగా 1040 డ్రాప్స్ ఉండడంతో చివరికి లయనిస్టిక్ సంవత్సరం -330 గ్రోత్‌తో ముగిసింది. మనం మెంబర్‌షిప్‌ని పెంచుకోవాలనుకొనే ముందు ఈ పరిస్థితికి కారణాలు అన్వేషించాలి.

గతంలో లయన్స్ క్లబ్ మెంబర్‌షిప్ విషయంలో 2 విషయాలు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉండేవి. 'మెంబర్ షిప్ బై ఇన్విటేషన్' అనేది దీనిలో ఒక అంశం కాగా మరొక అంశం 'క్వాలిటీ మెంబర్షిప్'. అంటే లయనిజం ద్వారా సమాజానికి ఎవరు ఉపయోగపడగలరు, క్లబ్ వ్యవహారాలలో ఎంతమేరకు తమ ప్రభావాన్ని చూపగలరు... అనే విషయాలను పరిగణన లోకి తీసుకొని, అటువంటి వ్యక్తులను గుర్తించి, వారిని ఆహ్వానించి లయన్స్ క్లబ్‌లో చేర్చుకునే వాళ్ళం. లయన్స్ క్లబ్‌లో సభ్యత్వం ఇవ్వాలంటే వారికి కొన్ని అర్హతలు ఉండాలని నిర్ధారించుకోవడం వల్ల ఒకసారి చేర్పించుకున్న సభ్యులు చాలా కాలం కొనసాగేవారు.

ప్రస్తుతం మనం సభ్యత్వం పెంచుకోవాలనే ఆలోచనలో ఎవరు దొరికితే వారిని సభ్యులుగా చేర్చుకుంటున్నాం. వారు ఇక్కడ ఏదో ఆశించి లేదా ఏదో ఊహించుకొని సభ్యులుగా చేరి, తరువాత ఏదో ఒక విషయంలో అసంతృప్తితో మెంబర్‌షిప్‌కి దూరమవుతున్నారు. అందుచేత కొత్త సభ్యులను చేర్చుకునే ముందు వారు లయనిజంకి ఎంత మేరకు ఉపయోగ పడగలరో అంచనా వేసుకుని, లయన్స్ కార్యకలాపాల గురించి వారికి పూర్తిగా వివరించి మాత్రమే సభ్యులుగా చేర్చుకోవాలి. ఈ విషయంలో పూర్తి బాధ్యత క్లబ్ లీడర్స్‌ది మాత్రమే.

LCIF విషయానికి వస్తే మన శక్తి మేరకు నిధులు సమకూర్చ వలసిన బాధ్యత మనందరిపై ఉంది. అయితే పెరిగిపోతున్న డాలర్ రేటు దృష్ట్యా ఎమ్.జె.ఎఫ్. కోసం ఒకేసారి 1,000 డాలర్లు చెల్లించడం అందరికీ సాధ్యమయ్యే విషయం కాదు. ఎమ్.జె.ఎఫ్. కావాలని ఆశయం కలిగి, ఒకేసారి పెద్ద మొత్తాన్ని చెల్లించలేనివారు ప్రతి సంవత్సరం వారికి వీలైనంత చెల్లిస్తూ, ఆ మొత్తం 1,000 డాలర్లు పూర్తయిన తర్వాత ఎమ్.జె.ఎఫ్. కావచ్చు. ఇది కూడా కాదనుకున్న వారు ఎంత చిన్న మొత్తమైనా ఇచ్చి LCIF లో భాగస్వాములు కావచ్చు. ఈ విషయంలో సాధారణ సభ్యుల మధ్య అవగాహన కల్పించే బాధ్యత కూడా క్లబ్ లీడర్స్‌దే.

మన రెగ్యులర్ సేవా కార్యక్రమాలతో పాటు ముఖ్యమైన పై రెండు అంశాలపై దృష్టి పెట్టవలసిందిగా క్లబ్ ఆఫీసర్స్‌ని కోరుతున్నాం.

లయన్ ముత్యాల రామారావు
ఎడిటర్
newsletter.316d@gmail.com



ఇంటర్నేషనల్ నాయకులతో మన గవర్నర్



FABRICIO OLIVEIRA, International President



DR. PATTI HILL
Imm. Past International President & Chirman: LCIF



A.P. SINGH, 1st International Vice President



MARK S LYON, 2nd International Vice President



DR. MANOJ SHAH, 3rd International Vice President

Printed and published by Ln. Gadde Seshagiri, on behalf of Lions International - District 316D, Governor Pet, Vijayawada -520 002.
Editor: Ln. Ramarao Mutyala. Printed at Ratna Printing Works, Vijayawada. FOR PRIVATE CIRCULATION ONLY